ముగిసిన శ్రీ కృష్ణామృత భాగవతం

జ్యోతినగర్, జూలై 20: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని అభయాంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 13 నుంచి ఆలయ అర్చకుడు రుద్రభట్ల శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీ కృష్ణామృత భాగవతం ఉపన్యాసం శనివారం రుక్మిణి కల్యాణంతో ముగిసింది. ప్రముఖ పురాణం సిద్ధాంతి మారుపాక సత్యనారాయణ శర్మ వారం రోజులపాటు భక్తులకు భాగవతాన్ని బోధించారు. ఇక్కడ ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేధార్ రంజన్ పాండు, రామగుండం పోలీసు కమిషనర్ శ్రీనివాస్, ఎన్టీపీసీ ఏజీఎం సింగరాయ్, ఉమేశ్ మిఠల్, అర్చకులు రాంపెల్లి వామన్ శర్మ, రుద్రభట్ల ధనంజయ్‌శర్మ ఉన్నారు.

శాకంబరీ ఉత్సవాలు

గోదావరిఖని, జూలై 20: సింగరేణి అధికారుల నివాస ఏరియాలో నెలకొన్న దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో శనివారం శాకంబరీ ఉత్సవాలు జరిగాయి. అమ్మవారిని పండ్లు, కూరగాయాలతో అలంకరించారు. ఆర్జీ-1 సేవాసమితి అధ్యక్షురాలు చింతల లక్ష్మీశ్రీనివాస్ బోనమెత్తుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ సింగరేణి ఆర్జీ-2,3 జీఎంల సతీమణులు మాలతీ సూర్యనారాయణ, కృష్ణవేణి, చిలక లక్ష్మీ శ్రీనివాస్, బీనాసింగ్,మహిళలున్నారు.

Summons for Settlement of Issus
IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : GODAVARIKHANI
O.S.NO. 109 OF 2019
Between:
B. Ramachandram ...Plaintiff
AND
Bhukya Sakru ...Defendant
To,
Bhukya Sarku, S/o. Lalu, age: 38 years, Occ: Deputy Supdent, NTPC Ltd, R/o. Q.No. C-11/46, PTS, NTPC, Jyothinagar, Ramagundam Mandalam of Peddapalli District.

Whereas the above Plaintiff has instituted a Suit against you for Recovery of Money.

You are hereby summoned to appear in this court in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 26th Day of July 2024 at 10:30 O' clock in the forenoon to answer the claim and further you are hereby directed to file within 30 days of service of this summon a written statement of your defense and to produce on the said day all documents in your possession or power up on which you base your defense.

Take notice that in default of your appearance and to file your written statement within 30 days the suit will be heard and determined in your absence.

Given under my hand seal of the court this 20th Day of July-2024.

Sd/- **Mekala Mallesham yadav,** Advocate
Shanthinagar, Peddapalli. Cell: 98484 10489

మంథని: మత్తడి దూకుతున్నన్న బొక్కలవాగు

సుల్తానాబాద్ : పేరుకుపోయిన చెత్తను తీయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు

పెద్దపల్లి: బాధితులకు భోజన ప్యాకెట్లు అందజేస్తున్న మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్

ఎడతెరిపిలేని వాన

- జిల్లాలో భారీ వర్షం
- అత్యధికంగా ముత్తారంలో 28.6 మిల్లిమీటర్లు
- అత్యల్పంగా ధర్మారంలో 6.5 మిల్లీమీటర్లు
- జిల్లాలో సరాసరిగా 13.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

కమాన్‌పూర్: నిండిన గుండారం జలాశయం

పెద్దపల్లి, జూలై 20(నమస్తే తెలంగాణ): జిల్లా వ్యాప్తంగా మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నది. వాగులు, వంకల ద్వారా పెద్ద ఎత్తున వరదనీరు ప్రవహిస్తున్నది. జిల్లాలోని చెరువులన్నీ నిండుకుండను తలపిస్తూ మత్తడులు దుంకాయి. శనివారం ముత్తారం మండలంలో అత్యధికంగా 28.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, అత్యల్పంగా ధర్మారంలో 6.5 మిల్లీమీటర్లుగా నమోదైంది. పెద్దపల్లి జిల్లాలో సరాసరిగా 13.9 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 1076 చెరువులు ఉండగా అందులో 100 ఎకరాల పైన ఆయకట్టు గల చెరువులు 107, 100 ఎకరాల్లోపు ఆయకట్టు చెరువులు 969 ఉన్నాయి. ఇందులో వర్షాకాలం సమీపించిన నాటి నుంచి కురుస్తున్న చెదురుముదురు వర్షాలతో పెద్దగా నీళ్లు చేరకపోగా నాలుగు రోజులుగా కురుస్తున్న మోస్తరు వర్షాలతో చెరువులు మత్తడులు దుంకాయి. జిల్లాలోని చెరువులు కుంటలు వర్షపు నీటితో నిండు కుండను తలపించేలా మారాయి.

మండలాల వారీగా వర్షపాతం

ధర్మారంలో 6.5 మిల్లిమీటర్లు, పాలకుర్తిలో 10.0 మిమీ, అంతర్గాంలో 13.3 మిమీ, రామగుండంలో 12.7 మిమీ, రామగిరిలో 10.2మిమీ, కమాన్‌పూర్‌లో 16.1 మిమీ, పెద్దపల్లిలో 10.7 మిమీ, జూలపల్లిలో 9.1 మిమీ, ఎలిగేడులో 9.8 మిమీ, సుల్తానాబాద్‌లో 10.7 మిమీ, ఓదెలలో 16.5 మిమీ, కాల్వశ్రీరాంపూర్‌లో 21.6 మిమీ, ముత్తారంలో 28.5 మిమీ, మంథనిలో 18.5 మిమీ చొప్పున వర్షాపాతం నమోదైంది.

ఎగువ నుంచి భారీగా వరద

పెద్దపల్లి జిల్లా గోదావరి నదికి ఎగువన గల శ్రీరాం సాగర్ ప్రాజెక్టు, కడెం ప్రాజెక్టుల నుంచి భారీగా వరద నీరు వచ్చి గోదావరిలో చేరుతున్నది. దీంతో ఎల్లంపల్లికి ఎగువ నుంచి 8,942 క్యూసెక్కుల నీరు వస్తున్నది. దీంతో ప్రాజెక్టులో 20.17టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి గాను 5.88 టీఎంసీల నీరు వచ్చి చేరింది. దిగువన గల పార్వతీ సుందిళ్ల బ్యారేజీకి 1,835 క్యూసెక్కుల నీరు వస్తుండగా బ్యారేజీలోని 74గేట్లను ఎత్తి దిగువకు వదులుతున్నారు.

మత్తడి దుంకిన బొక్కలవాగు

మంథని/మంథని రూరల్, జూలై 20: మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో నాలుగోరోజూ ముసురు వీడలేదు. మంథని పట్టణంలోని బొక్కలవాగు వరద నీరుతో మత్తడి దుంకుతోంది. సూరయ్యపల్లి-కొత్త రచ్చపల్లి వరద నీరు ప్రధాన రహదారిపై నుంచి ప్రవహించడంతో మంథని నుంచి ధర్మారం, బిట్టుపల్లి, ముత్తారం మండలం సీతంపల్లి, ఖమ్మంపల్లి గ్రామాలకు వెళ్లే వారు ఎక్లాస్‌పూర్ మీదుగా వెళ్లారు.

గుండారం రిజర్వాయర్‌కు జలకళ

కమాన్‌పూర్, జూలై 20 : మండలంలోని గుండారం రిజర్వాయర్‌కు జలకళ సంతరించుకున్నది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రిజర్వాయర్‌లో నీటి నిల్వ సామర్థ్యం 12 అడుగులు కాగా శనివారం పూర్తిస్థాయిలో నీరు చేరడంతోపాటు మత్తడి నుంచి నీరు ప్రవహిస్తున్నది.

కాల్వశ్రీరాంపూర్, జూలై 20 : పెద్దరాత్‌పల్లి -చిన్నరాత్‌పల్లి గ్రామాల మధ్యన హుస్సేన్‌మాయా ఉధృతి కారణంగా పరివాహక ప్రాంతం వెంట ఉన్న రైతులు అప్రమత్తమయ్యారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని తహసీల్దార్ జాహెద్ పాషా, ఎస్ఐ ఓంకార్‌యాదవ్ కోరారు.

జూలపల్లి, జూలై 20: వర్షంతో అంతర్గత మట్టి రహదారులు చిత్తడిగా మారాయి. లోతట్టు ప్రాంతాల్లోని నివాస గృహాలకు వరద నీరు చేరడంతో ఇబ్బందులు పడుతున్నారు. శనివారం సాయంత్రం వరకు దాదాపు 2 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో ప్రకాశ్‌రెడ్డి వెల్లడించారు.

అప్రమత్తంగా ఉండాలి

సుల్తానాబాద్ రూరల్, జూలై 20: ఎడతెరిపి లేనివర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుల్తానాబాద్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ సూచించారు. మండలంలోని మానేరు పరిసర ప్రాంతాలు నీరుకుళ్ల, గట్టేపల్లి, కదంబాపూర్, మంచరామి, గర్రెపల్లి, బొంతకుంటపల్లి, గొల్లపల్లి గ్రామాలను శనివారం ఎస్ఐ శ్రావణ్ కుమార్ సందర్శించారు. వర్షాలకు మానేరు వాగులు, చెరువులు, కుంటలు నిండి ఉంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

ఆపదలో పోలీస్ సాయం తీసుకోండి

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 20: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఆపదలో ఉన్న వారు పోలీసుల సేవలను వినియోగించుకోవాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎలాంటి ఆపద వచ్చినా డయల్ 100 లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత దృష్ట్యా పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేసినట్లు తెలిపారు.

కాలనీల్లోకి నీరు వస్తే సమాచారమివ్వండి

సుల్తానాబాద్, జూలై 20 : వర్షాలతో కాలనీల్లోకి నీరు వస్తే మున్సిపాలిటి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు సూచించారు. సుభాష్‌నగర్‌లో రోడ్లపై నిలిచిన వర్షం నీటిని మున్సిపల్ సిబ్బందితో తొలగింపజేశారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాదవ్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ధర్మారం, జూలై20: ధర్మారం మండలంలో 24 మి.మీ వర్షం కురిసింది. ముసురు వాన వలన జన జీవనం స్తంభించిపోయింది.

పెద్దపల్లిలో పునారావాస కేంద్రం ఏర్పాటు

- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్

హెల్ప్‌లైన్ నంబర్: 6303127484

పెద్దపల్లి, జూలై 20: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పునారావాస కేంద్రం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ తెలిపారు. శాంతినగర్ ఎస్సారెస్పీ కాలువ పక్కన కూలిపోయిన ఇళ్లు, రంగంపల్లి రాజీవ్ రహదారి వద్ద దెబ్బతిన్న కల్వర్టును మున్సిపల్ సిబ్బందితో శనివారం సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, వర్షాల దృష్ట్యా సమస్యలుంటే మున్సిపల్ హెల్ప్‌లైన్ నంబర్ 6303127484కు ఫోన్ చేసి తెలియచేస్తే మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. వర్షం కారణంగా పట్టణంలోని బాధితులను మున్సిపల్ కార్యాలయంలోని పునరావాస కేంద్రానికి తరలించామని, వారికి భోజన సదుపాయం కల్పించామని తెలిపారు. రంగంపల్లి రాజీవ్ రహదారి వద్ద దెబ్బతిన్న కల్వర్టును పరిశీలించి, పైపులను తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ఏఈ సతీశ్‌కు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది శంకర్, భూమేశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలి

శానిటేషన్ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి

పెద్దపల్లి, జూలై 20: వర్షాకాలం దృష్ట్యా మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది విధులను అప్రమత్తంగా వ్యవహరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి సూచించారు. శనివారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ సిబ్బంది హాజరును పరిశీలించారు. అనంతరం జెండా, మసీద్, మినీ ట్యాంక్ బండ్ వద్ద శానిటేషన్ పనులను పరిశీలించారు. ఇక్కడ కౌన్సిలర్ షాహిదా సాబిర్‌ఖాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, సిబ్బంది ఉన్నారు.

గాయత్రి విద్యానికేతన్‌లో గ్రీన్ డే వేడుకలు

ఆకుపచ్చ రంగు దుస్తులు విద్యార్థులు

పెద్దపల్లి కమాన్, జూలై 20 : పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్‌లో శనివారం గ్రీన్ డే వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు ఆకుపచ్చ దుస్తులు వేసుకుని ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ హాజరై మాట్లాడారు. మొక్కల ఉపయోగాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు సుమారు వెయ్యి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ అల్లెంకి రజనీ, రజియుద్దీన్, నవీన్, స్రవంతి పాల్గొన్నారు.

వన మహోత్సవం

వైకుంఠధామంలో మొక్కలు నాటుతున్న ఫౌండేషన్ సభ్యులు

ఓదెల, జూలై 20: మండల కేంద్రంలోని వైకుంఠధామంలో వన మహోత్సవంలో భాగంగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. చెట్లు జీవకోటికి ప్రాణాధారమనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ప్రతి ఇంటిలో మొక్కలను పెంచుకోవాలని సూచించారు. ఇక్కడ సదాశయ ఫౌండేషన్ నాయకులు భీష్మాచారి, శ్రవణ్‌కుమార్, లింగమూర్తి, ట్రాన్స్‌కో ఏఈ మోహన్‌నాయక్, అల్లం సతీశ్, కోటి, క్యాతం వెంకటేశ్వర్లు, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, నాగపూరి రవి, చెరుకు వాసు తదితరులున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, జూలై 20 : సుల్తానాబాద్‌లో 68 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.68,07888 విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శనివారం పంపిణీ చేశారు. సుల్తానాబాద్‌లోని ఒక ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కల్యాణలక్ష్మి పథకం అడపిల్లల తల్లిదండ్రులకు ఆసరాగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, అర్డీవో గంగయ్య, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, సింగిల్ విండోవైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, నాయకులు మినుపాల ప్రకాశ్‌రావు, అంతటి అన్నయ్యగౌడ్, సాయిరి మహేందర్, దన్నాయక్ దామోదర్‌రావు, చిలుక సతీశ్, వేగోళం అబ్బయ్యగౌడ్, దున్నపోతుల రాజయ్య, చింతల సునీతరాజు, నిషాద్ రఫీక్, గరిగె శ్రీనివాస్, కల్లెపల్లి జానీ, చక్రధర్, పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, తదితరులున్నారు.

ఇసుక లారీల పట్టివేత

మంథని రూరల్, జూలై 20: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను పట్టుకున్నట్లు ఎస్ఐ వెంకటకృష్ణ శనివారం తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో మండలంలోని ఎక్లాస్ పూర్ ఫారెస్ట్ చెక్‌పోస్టు వద్ద టీఎస్ 07 యూఎన్ 0017, టీఎస్ 30 టీఏ 1278 నంబర్లు గల రెండు లారీలను పట్టుకున్నామన్నారు. ఈ లారీలను పోలీస్ స్టేషన్‌కు తరలించడంతోపాటు డ్రైవర్లపై కేసు నమోదు చేశామన్నారు.

మెడికల్ విద్యార్థుల సర్వే

కమాన్‌పూర్, జూలై 20 : మండలంలోని జూలపల్లి గ్రామంలో శనివారం రామగుండం సింగరేణి మెడికల్ కళాశాల ద్వితీయ సంవత్సరం వైద్య విద్యార్థులు ఇంటింటా సర్వే నిర్వహించారు. ఐదు సంవత్సరాల్లోపు వయస్సు ఉన్న పిల్లల ఆరోగ్య వివరాలు సేకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి హెచ్‌వోడీ శ్రీదేవి, కావ్యరాసన్, రవీందర్, నాగరాజులున్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

ముత్తారం, జూలై 20: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మంథని సీతారామ సేవా సదన్ వారి ఆధ్వర్యంలో అందించిన నోటు పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఇక్కడ హెచ్ఎం పద్మాదేవి, అమ్ము లావణ్య తదితరులున్నారు.

'శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి'

సుల్తానాబాద్ రూరల్, జూలై 20: గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని గర్రెపల్లి గ్రామంలో శనివారం రాత్రి సుల్తానాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని గ్రామస్తులు, అన్ని పార్టీల నాయకులతో నిర్వహించారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎస్ఐలు శ్రావణ్‌కుమార్, నరేశ్, పోలీసులు, తదితరులున్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

ఫర్టిలైజర్‌సిటీ/జూలపల్లి/ముత్తారం, జూలై 20: అమ్మ మాట అంగన్‌వాడీ బాటలో భాగంగా శనివారం పట్టణంలోని 38వ డివిజన్ ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అలాగే, జూలపల్లి, ముత్తారంలోని పోతారం, ఓడేడ్ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

'పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి'

మంథని రూరల్, జూలై 20: తల్లిదండ్రుల తమ పిల్లల చదువులతో పాటు వారి నడవడికపై ప్రత్యేకమైన దృష్టి సారించాలని హెచ్ఎం హరిప్రసాద్ సూచించారు. మండలంలోని కన్నాల జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు శనివారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఇక్కడ డాక్టర్ కుమార్, స్వాతి, హెచ్ఎం మధు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఏపీ రాజు, రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, సంపత్, హైమావతి, రాధలున్నారు.

అప్పు ఎగ్గొట్టేందుకే అడ్డు తొలగించుకున్నారు

- వృద్ధురాలి హత్యకేసులో ముగ్గురి నిందితుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన గోదావరిఖని ఏసీపీ రమేశ్

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రమేశ్

మంథని, జూలై 20: తీసుకొన్న అప్పును ఎగ్గొట్టేందుకు అప్పిచ్చిన వృద్ధురాలిని దారుణంగా హతమార్చిన నిందితులు దొరికారు. మంథని సీఐ ఆఫీసులో శనివారం ఖని ఏసీపీ రమేశ్ నిందితుల అరెస్ట్ చూపి వివరాలు వెల్లడించారు. ముత్తారం గ్రామానికి చెందిన పెరక రాజేశ్వరి (65) కొన్నేండ్ల క్రితం అదే గ్రామానికి చెందిన అమ్ము రజిత అలియాస్ లావణ్యకు రూ.1.50 లక్షలు అప్పుగా ఇచ్చింది. అప్పు చెల్లించాలని రాజేశ్వరి లావణ్యపై ఒత్తిడి చేసింది. ఈ విషయంలో వీరిమధ్య పలుమార్లు గొడవలు జరిగాయి. అయితే అప్పుఇచ్చిన వృద్ధురాలిని హతమార్చాలని పథకం ప్రకారం ఈ నెల 5న రజిత అప్పు చెల్లిస్తానని ఇంటికి రమ్మని రాజేశ్వరిని పిలిచింది. ఇంటికి వచ్చిన రాజేశ్వరిని రజిత, భర్త రవి, మిత్రుడు కుక్కముడి తిరుపతి కలిసి గొంతు నులిమి హత్యచేశారు. ఆ తర్వాత మృతదేహాన్ని గోనె సంచిలో పెట్టి పారుపల్లి శివారులోని వ్యవసాయ బావిలో పడవేశారు. రాజేశ్వరి ఒంటి మీద ఉన్న నాలుగు తులాల బంగారాన్ని తీసుకొని వరంగల్‌లో విక్రయించారు. ఈ కేసులో లోతుగా దర్యాప్తు చేసి ఇంకా ఎవరైనా నిందితులున్నా వారికి శిక్ష పడేలా చూస్తామన్నారు. ముగ్గురు నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు, మంథని, ముత్తారం ఎస్ఐలు వెంకటకృష్ణ, మధుసూదన్‌రావు ఉన్నారు.

అప్పులు భారమై.. బతుకు బరువై

- కాంట్రాక్ట్ కార్మికుడి ఆత్మహత్య

శ్రీనివాస్(ఫైల్)

జ్యోతినగర్, జూలై 20: అప్పుల భారంతో ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ సతీశ్ వివరాల ప్రకారం..ఎన్టీపీసీ ఇందిరమ్మకాలనీకి చెందిన పన్నా శ్రీనివాస్ (60) విధులకు వెళ్తున్నాని ఇంట్లో చెప్పి శుక్రవారం ఉదయం బైక్‌పై ఇంటి నుంచి బయల్దేరాడు. స్థానిక ఎస్ఎస్ గార్డెన్ సమీపంలో పురుగుల మందు తాగాడు. అపస్మారకస్థితిలో పడి ఉన్న శ్రీనివాస్‌ను చూసిన స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం అందిచారు. వారు హుటాహుటిన అక్కడికి చేరుకొని గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు అక్కడి నుంచి మెరుగైన చికిత్సకు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. శనివారం పరిస్థితి విషమించి మరణించాడు. శ్రీనివాస్‌కు భార్య పద్మ, ముగ్గురు బిడ్డలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెల్లడించారు.

బెల్లం పానకం ధ్వంసం

రామగిరి, జూలై 20 : మండలంలోని బేగంపేట కంచర చెరువు ప్రాంతంలో గుడుంబా తయారీ చేస్తున్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. గుడుంబా తయారీకి సిద్ధంగా ఉన్న వెయ్యి లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేశారు. 18 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారు చేస్తున్న బొంతల రమేశ్ పారిపోయినట్లు తెలిపారు. తనిఖీల్లో టాస్క్‌ఫోర్సు హెడ్ కానిస్టేబుల్ ఏలియా, మహేందర్, సిబ్బంది చంద్రశేఖర్, సునీల్, రాజేందర్ తదితరులున్నారు.

కల్వర్టులోకి దూసుకెళ్లిన కారు

సుల్తానాబాద్, జూలై 20: యూటర్న్ తీసుకుంటున్న ఓ కారును తప్పించబోయి మరో కారు అదుపుతప్పి కల్వర్టులోకి దూసుకెళ్లింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సుల్తానాబాద్ పట్టణంలోని రాజీవ్ రహదారిపై స్వప్న కాలనీ బోర్డు వద్ద యూటర్న్ తీసుకుంటున్న కారును, కరీంనగర్ వైపు నుంచి వస్తున్న మరో కారు తప్పించబోయి కల్వర్టులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలతోపాటు వల్లపు రవి, రెడ్డి రమేశ్ స్వల్పగాయాలతో బయటపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో కారును బయటికి తీశారు.

'క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలి'

ఓదెల, జూలై 20: విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణలో చదివి ఉన్నతంగా ఎదగాలని జిల్లా విద్యాధికారి మాధవి కోరారు. శనివారం మడక యూపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు స్వంత డబ్బులను వెచ్చించి విద్యార్థులకు టై, బెల్టులను వితరణ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, హెచ్ఎం అశోక్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సరోజన, ఉపాధ్యాయులు సరోజ, సత్యనారాయణ, సిద్దయ్య, రమాదేవి, సుహాసిని, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

'సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి'

కాల్వశ్రీరాంపూర్, జూలై 20: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూనారం ప్రభుత్వ దవాఖాన హెచ్ఈవో అరెల్లి లక్ష్మణ్ సూచించారు. మండలంలోని మంగపేటలో ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 66 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సిబ్బంది గ్రామంలో తిరుగుతూ ఇండ్ల వద్ద నిల్వ ఉన్న నీటిని పారబోశారు. ఇక్కడ ఏఎన్ఎం శైలజ, ఆశ కార్యకర్త రాజ్యలక్ష్మి ఉన్నారు.

ప్రశాంతంగా క్వార్టర్ల కౌన్సెలింగ్

రామగిరి, జూలై 20 : సింగరేణి ఆర్జీ-3 ఏరియా జీఎం సుధాకర్ రావు ఆదేశాల మేరకు ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు సెంటినరీకాలనీలో క్వార్టర్ల కేటాయింపునకు శనివారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో కౌన్సెలింగ్ ప్రశాంతంగా జరిగింది. మొత్తం 186 ఖాళీ క్వార్టర్లుండగా, 86 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. 24 మంది ఉద్యోగులు హాజరై 23 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. ఇక్కడ ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, పీఎం ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ కార్యదర్శి రాంచంద్రారెడ్డి, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, డీవైపీఎం సునీల్ ప్రసాద్, పీవో మతిన్ హుస్సేన్, సిబ్బంది మహేందర్, సుధాకర్ ఉన్నారు.

'డ్రగ్స్‌రహిత సమాజాన్ని నిర్మిద్దాం'

పెద్దపల్లి కమాన్, జూలై 20 : విద్యార్థులు డ్రగ్స్‌రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలని జిల్లా సంక్షేమాధికారి రవూఫ్ ఖాన్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి గాయత్రి జూనియర్ కళాశాలలో శనివారం డ్రగ్స్ రహిత సమాజంపై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి జిల్లా సంక్షేమాధికారి రవూఫ్‌ఖాన్, పెద్దపల్లి సీఐ కృష్ణ హాజరై డ్రగ్స్ వల్ల కలిగే దుష్పభావాలపై వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్, ఎస్ఐ మల్లేశ్, ప్రిన్సిపాల్ ఎస్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

'చదువుపైనే ప్రత్యేక శ్రద్ధ వహించాలి'

యైటింక్లయిన్ కాలనీ, జూలై 20 : విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అడిషనల్ జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్రీనివాస రావు సూచించారు. మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సెక్టార్-3 సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అదనపు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సూచనలు చేశారు. ఇక్కడ ఏసీపీ ఎం.రమేశ్, డీజీఎం అనిల్‌కుమార్, టూ టౌన్ సీఐ ప్రసాదరావు, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు సతీశ్, న్యాయవాదులు శైలజ, శ్రీనివాస్, భూమయ్య, అనూరాధ, సురేశ్, చరణ్, సామాజిక కార్యకర్త శంకర్, సుజాత, తిరుపతమ్మ, హెచ్ఎం ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్ డీటీగా శం